క్లుప్తంగా

డివిజన్ మారి రెండేళ్లైనా..

● బోర్డుపై మారని పేరు



మఠంపల్లి తహసీల్దార్ కార్యాలయం బోర్డుపై కోదాడ డివిజన్ పేరు

మఠంపల్లి : మఠంపల్లి తహసీల్దార్ కార్యాలయ రెవెన్యూ డివిజన్ మారి రెండేళ్లు గడుస్తున్నా తహసీల్దార్ కార్యాలయం బోర్డుపై హుజూర్‌నగర్‌కు బదులుగా నేటికీ కోదాడ డివిజన్ పేరు కనిపించడం విస్మయాన్ని కలిగిస్తోంది. గతంలో కోదాడ డివిజన్‌లో ఉన్న మఠంపల్లి రెండేళ్ల క్రితం హుజూర్‌నగర్ రెవెన్యూ డివిజన్‌లోకి మారింది. అయినప్పటికీ మఠంపల్లి మండలంలో ముగ్గురు తహసీల్దార్‌లు మారినా బోర్డులో కోదాడ డివిజన్ పేరునే ఉంచారు. ఇప్పటికైనా అధికారులు బోర్డుపై డివిజన్ పేరును వెంటనే మార్చాలని మండలవాసులు కోరుతున్నారు.

ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక



నియామకపత్రం అందజేస్తున్న ఏపూరి రాజు

కోదాడరూరల్ : మండల పరిధిలోని దొరకుంటలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గద్దల సాయి, ఉపాధ్యక్షులుగా చెన్నూరి సతీష్, సోమపంగు గోపి, ప్రధాన కార్యదర్శులుగా ఒగ్గు అభి, జనార్దన్, ప్రచార కార్యదర్శిగా చింతల కార్తీక్, సహాయ కార్యదర్శిగా భూపతిలతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ అధ్యక్షుడు ఏపూరి రాజుమాదిగ మాట్లాడుతూ హైదరాబాద్‌లో జరిగే విశ్వరూప మహాసభ సన్నాహక సమావేశాన్ని ఈ నెల 17న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏసోబు, పులి రాజారావు తదితరులు ఉన్నారు.

వర్క్ బుక్స్ అందజేత



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న సర్పంచ్ నర్సింహారావు

మోతె : మండల పరిధిలోని కూడలి గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో 1-5 తరగతి విద్యార్థులకు మంగళవారం గ్రామ సర్పంచ్ పానుగోటి నర్సింహారావు అభ్యాసన పుస్తకాలు (వర్క్ బుక్స్) అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలతో ప్రతి విద్యార్థి అభ్యాసన సామర్థ్యాలు పెంపొందించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, ఉపాధ్యాయులు నాగమణి, రమేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం



కిరణ్‌ను సన్మానిస్తున్న దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్న యరగాని కిరణ్‌కుమార్‌గౌడ్ ఇటీవల సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో ఆలయ పరిరక్షణ జ్యోతి అవార్డు, సువర్ణ కంకణధారణను అందుకున్నారు. మంగళవారం హైదరాబాద్‌లో రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ వి.అనిల్‌కుమార్ అతనిని ఘనంగా సన్మానించి అభినందించినట్లు కిరణ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో ఆ శాఖ డిప్యూటీ కమిషనర్ కె.వినోద్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

'చలో కలెక్టరేట్'ను జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

మేళ్లచెరువు : ఈ నెల 9న నిర్వహించబోయే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు వట్టెపు సైదులు పిలుపునిచ్చారు. మంగళవారం మేళ్లచెరువు మండల కేంద్రంలో నిర్వహించిన కార్మిక సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందన్నారు. పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు అందించాల్సి ఉండగా ప్రస్తుతం రూ.15 వేలు కూడా అందించడం లేదన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టే చలో కలెక్టరేట్ చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వెంకట్, భగవాన్, వెంకన్న, శ్రీను, కొండలు, వెంకయ్య, వెంకటేశ్వర్లు, సైదులు, నర్సింహారావు పాల్గొన్నారు.

నెరవేరిన చిరకాల స్వప్నం

- మాధవగూడెం వద్ద ముక్త్యాల కాలువపై రూ.కోటి వ్యయంతో వంతెన నిర్మాణం
- తుది దశకు చేరిన పనులు
- బ్రిడ్జి ఏర్పాటుతో గ్రామస్తులకు తప్పిన తిప్పలు





మాధవగూడెం వద్ద ముక్త్యాల కాలువపై నిర్మిస్తున్న వంతెన

చిలుకూరు : మండలంలోని మాధవగూడెం గ్రామస్తుల చిరకాల స్వప్నం నెరవేరింది. గ్రామ పరిధిలో గల ముక్త్యాల కాలువపై కోటి నాలుగు లక్షల రూపాయలతో ప్రభుత్వం వంతెన నిర్మిస్తోంది. కాగా వంతెన పనులు దాదాపుగా చివరి దశకు చేరుకున్నాయి. స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సహకారంతో ఈ వంతెన నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజురయ్యాయి. అయితే మాధవగూడెం గ్రామంలోని అనేక మంది రైతుల వ్యవసాయ పొలాల ముక్త్యాల కాలువకు తూర్పు వైపున ఉంటాయి. దీంతో రైతులు పొలాలకు వెళ్లాలంటే కొండాపురం వద్ద ఉన్న వంతెన వద్ద నుంచి చుట్టూ తిరిగి 6 కిలోమీటర్లు ప్రయాణించి వెళ్లాల్సి వచ్చేంది. వంతెన నిర్మాణంతో రైతుల బాధలు తప్పాయి. వంతెన లేనప్పుడు ఇక్కడ పొలాలకు అంతగా డిమాండ్ లేదు. వంతెన నిర్మాణం పూర్తికావడంతో పొలాలకు మంచి డిమాండ్ వచ్చిందని రైతులు చెబుతున్నారు.

హైవేకు తగ్గిన దూరం..

ముక్త్యాల కాలువపై వంతెన నిర్మాణం పూర్తికావడంతో గ్రామస్తులు మునగాల మండలం ఆకుపాముల మీదుగా విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారికి వెళ్లాలంటే సులభతరం అయింది. వంతెన నిర్మాణంతో హైవే ఎక్కాలంటే సుమారుగా 8 నుంచి 10 కిలోమీటర్లు దూరం తగ్గింది. అలాగే ఈ గ్రామానికి చెందిన సమ్మక్క సారక్క గద్దెలు దేవాలయం వెళ్లాలన్న కూడా గ్రామస్తులకు సులభమైంది. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వంతెన నిర్మాణం 90 శాతానికి పైగా పూర్తయిందని త్వరలో అధికారికంగా ప్రారంభించనున్నట్లు ఇరిగేషన్ డీఈఈ స్వప్న, ఏఈఈ మానసలు తెలిపారు.

వంతెన నిర్మాణంతో మేలు



మా గ్రామ పరిధిలోని ముక్త్యాల కాలువపై వంతెన నిర్మాణం పూర్తికావడంతో రైతులు, గ్రామస్తులకు ఎంతో మేలు జరుగుతుంది. వంతెన లేనప్పుడు మా గ్రామస్తులు పొలాలకు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడేవారు. చుట్టూ తిరిగి వెళ్లాల్సి వచ్చేది. వంతెన నిర్మాణంతో పొలాలకు వెళ్లడానికి దూరం తగ్గింది.

– మాదాసు లింగయ్య, సర్పంచ్, మాధవగూడెం

లాల్‌లక్ష్మీపురం గ్రామస్తుల హర్షం



లాల్‌లక్ష్మీపురంలో ఎమ్మెల్యే సైదిరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న గ్రామస్తులు

నేరేడుచర్ల : మండలంలోని కల్లూరు గ్రామ పరిధిలోని లాల్‌లక్ష్మీపురం ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయడంపై గ్రామస్తులు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ప్రత్యేక గ్రామ పంచాయతీ ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే సైదిరెడ్డి చిత్రటానికి మంగళవారం గ్రామంలో పాలాభిషేకం చేశారు. గ్రామ పంచాయతీ ఏర్పాటుకు కృషి చేసిన మంత్రులు కేటీఆర్, జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే సైదిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పర్వతం పరమేష్, సైదులు, లక్ష్మయ్య, రాంబాబు, నాగయ్య, రాజు, నరేష్, రాంబాబు, రత్నం, శ్రీరాం, గౌస్, రామస్వామి, రామ్మూర్తి ఉన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి



మాట్లాడుతున్న స్వామి శృతికంఠానంద మహారాజ్

హుజూర్‌నగర్ : విద్యార్థులు ఇష్టపడి చదవాలని రామకృష్ణ, వివేకానంద భావ ప్రచార పరిషత్ ఉపాధ్యక్షుడు స్వామి శృతికంఠానంద జీ మహారాజ్ అన్నారు. మంగళవారం శ్రీ రామకృష్ణ సేవా సమితి హుజూర్‌నగర్ ఆధ్వర్యంలో పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు సృజనాత్మకత, వ్యక్తిత్వ వికాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యం వైపు అడుగులు వేయాలని చెప్పారు. కార్యక్రమంలో పరిషత్ కన్వీనర్ సూర్య ప్రకాష్‌రావు, హెచ్‌ఎం లతీఫ్, ఉపాధ్యాయులు, సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవలో వాసవి, వనిత క్లబ్‌లు



వీధి వ్యాపారికి వెట్ గ్రైండర్ అందజేస్తున్న వాసవి, వనిత క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : వాసవి, వనిత క్లబ్‌ల రీజియన్ చైర్మన్ రాయపూడి భావాని -ఉమాశేఖర్‌ల పెళ్లిరోజు సందర్భంగా ఆయా క్లబ్‌ల ఆధ్వర్యంలో మంగళవారం నేరేడుచర్లలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్ అందజేశారు. వీధి వ్యాపారి మోహన్‌రెడ్డికి వెట్ గ్రైండర్, కందిబండ నాగేశ్వర్‌రావు- సరిత కుమారుడికి ఉన్నత చదువుల కోసం రూ. 5 వేల ఆర్థికసాయం అందజేశారు. అనంతరం స్థానిక గోశాలలో గోవు పూజ చేసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో వాసవి, వనిత క్లబ్‌ల అధ్యక్ష, కార్యదర్శులు వీరేవల్లి శ్రీలత, పాలిశెట్టి సంధ్య, కోశాధికారి ఈగ భాగ్యలక్ష్మి, గజ్జల కోటేశ్వర్‌రావు, పాలిశెట్టి అశోక్, గరిణె అరుణకుమారి, పద్మ, ఇందిర, పుల్లయ్య, నటరాజ్ ఉన్నారు.

పంట వివరాలు నమోదుకు సహకరించాలి



నడిగూడెంలో పంట వివరాలు నమోదు చేసుకుంటున్న ఏడీఏ వాసు

నడిగూడెం : పంట వివరాలు నమోదుకు రైతులు సహకరించాలని ఏడీఏ టి.వాసు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతులు తమ పొలాల వద్ద అందుబాటులో ఉండి వ్యవసాయ శాఖ అధికారులకు సర్వే నెంబర్, పంటల వివరాలను తెలపాలన్నారు. పంట ఉత్పత్తుల కొనుగోలు సమయంలో ఆన్‌లైన్ వివరాలు ప్రామాణికంగా తీసుకోవడం జరుగుతుందన్నారు. కౌలు రైతులు కూడా వివరాలు తెలపాలన్నారు. ఆయన వెంట ఏఈఓలు పిచ్చయ్య, మౌనిక, రేష్మా, రైతులు ఉన్నారు.

యువత లక్ష్యసాధన దిశగా పయనించాలి



మునగాల : ఎస్‌ఐగా ఎంపికైన వెంకటేష్‌కు స్వీట్ తినిపిస్తున్న శశిధర్‌రెడ్డి

మునగాల : యువత లక్ష్య సాధన దిశగా పయనించాలని బీఆర్‌ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ కె.శశిధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని తాడువాయిలో ఏఆర్ ఎస్‌ఐగా ఎంపికైన కందుల వెంకటేష్‌ను మంగళవారం ఆయన సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య, బీఆర్‌ఎస్ నాయకులు బొలిశెట్టి నాగేంద్రబాబు, కొణతం శ్రీనివాసరెడ్డి, లక్యానాయక్, వల్లూరి శ్రీను, శశిధర్‌రెడ్డి యువసేన నాయకులు రాయి రవి, జిల్లేపల్లి వంశీ, అలీబాబు, పాపయ్య, వెంకటేశ్వర్లు, లింగయ్య, లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

ఎస్‌ఐలుగా ఎంపికైన అభ్యర్థులకు అభినందన

నడిగూడెం : ఎస్‌ఐలుగా ఎంపికైన మండలానికి చెందిన పలువురు అభ్యర్థులను మంగళవారం బీఆర్‌ఎస్ కోదాడ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి అభినందించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు బాణాల నాగరాజు, బొలిశెట్టి నాగేంద్రబాబు, కొణతం శ్రీనివాసరెడ్డి, తదితరులు ఉన్నారు.

దొడ్డా నారాయణరావుకు పరామర్శ

చిలుకూరు : మండల కేంద్రానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు, సీపీఐ రాష్ట్ర నాయకుడు దొడ్డా నారాయణరావు, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు కస్తూరి నర్సయ్య గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో మంగళవారం బీఆర్‌ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి వారిని పరామర్శించారు. ఆయన వెంట జెడ్పీటీసీ బొలిశెట్టి నాగేంద్రబాబు, ఎంపీపీ బండ్ల ప్రశాంతికోటయ్య, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఏర్నేని బాబు, రైతు సమన్వయ సమితి జిల్లా కమిటీ సభ్యుడు దొడ్డా సురేష్ బాబు, నాయకులు మండల సైదులు, శివరామయ్య, మేకపోతుల శ్రీను, పల్లా రామిరెడ్డి, బోర వెంకన్న, తదితరులు ఉన్నారు.

12లోపు గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

హుజూర్‌నగర్ : గృహలక్ష్మి పథకానికి లబ్ధిదారులు ఈనెల 12వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆర్డీఓ ఎస్.జగదీష్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ కార్యాలయాలు, తహసీల్దార్ కార్యాలయాలలో గృహలక్ష్మి పథకానికి లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు సీకరిస్తారని తెలిపారు.

9, 10 తేదీల్లో ఏఐటీయూసీ మహాధర్నా



ఏఐటీయూసీ మహాధర్నా వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

మునగాల : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 9, 10 తేదీలలో హైదరాబాద్‌తో సహా అన్ని జిల్లాల్లో నిర్వహించే మహా ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ మండల నాయకుడు సారెడ్డి రాఘవరెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రలోని సీపీఐ కార్యాలయంలో మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల నాయకులు ఎం.సతీష్, జి.శ్రీను, మల్లికార్జున్, జ్యోతి, అరుణ, సావిత్రిమ్మ, భవాని పాల్గొన్నారు.


సీజనల్ వ్యాధులపై అవగాహన

హుజూర్‌నగర్‌రూరల్ : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారిణి డాక్టర్ సన అన్నారు. మంగళవారం పరిధిలోని లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీజనల్ వ్యాధులపై అంగన్‌వాడీ, మెప్మా సిబ్బందికి నిర్వహించిన అవగాహన శిబిరంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో కళ్ల కలక వ్యాప్తి చెందుతున్నందున ప్రజలు చేతులును తరుచూ శానిటైజర్‌తో కడుగుతూ జాగ్రత్త వహించాలన్నారు. తమ ఇంటి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పద్మ, పీహెచ్‌ఎస్ నూర్జహాన్, ప్రభాకర్, రామకృష్ణ, శ్రీనివాస్, ఆశ కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్విట్ ఇండియా స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకోవాలి

నేరేడుచర్ల : కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నుంచి క్విట్ ఇండియా స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.ధనుంజయనాయుడు కోరారు. మంగళవారం నేరేడుచర్లలో నిర్వహించిన ప్రజా సంఘాల బాధ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ రంగాలకు కట్టబెట్టిందని ఆరోపించారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాల్లో విస్తరించాలనే డిమాండ్‌ను కేంద్రం అంగీకరించకుండా నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. కేంద్రం కుదించిన నాలుగు కార్మిక చట్టాలు, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, రైతు సంఘం మండల అధ్యక్షుడు కత్తి శ్రీనివాస్‌రెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి సింహాద్రి ఉన్నారు.

ప్రజా సమస్యలపై బీఎస్పీ నిరంతర పోరాటం



వ్యవసాయ కూలీలకు స్వీట్లు పంపిణీ చేస్తున్న బీఎస్పీ నాయకులు

గరిడేపల్లి : రాష్ట్రంలో ప్రజా సమస్యలపై బీఎస్పీ నిరంతరం పోరాటం చేస్తోందని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ బాధ్యతలు చేపట్టి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం బీఎస్పీ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను చైతన్య పరచడంలో బీఎస్పీ ప్రధాన భూమిక పోషిస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అమరవరపు వెంకటేశ్వర్లు, కొండమిది నర్సింహారావు, కర్రి సతీష్‌రెడ్డి, నాగార్జున, సురేష్, మట్టపల్లి, పవన్ ఉన్నారు.

గద్దర్‌కు నివాళి

గరిడేపల్లి : మండలంలోని గానుగుబండలో మంగళవారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రజా యుద్ధ నౌక గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోకల వెంకటేశ్వర్లు, మండల కార్యవర్గ సభ్యుడు అన్నయ్య, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు వంగ సైదులు, హలీం, పుల్లయ్య, లింగరాజు, సైదయ్య, ప్రసాద్, సతీష్, నవీన్, మహేష్ ఉన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం



తహసీల్దార్ ప్రకాష్‌రావును సన్మానిస్తున్న రేషన్ డీలర్లు

మోతె : మోతె నూతన తహసీల్దార్ ఎస్‌టీ ప్రకాష్‌రావును మండల రేషన్ డీలర్లు మంగళవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ డీలర్లు లబ్ధిదారులకు రేషన్ సరుకులను సకాలంలో అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రావు, రామ్మూర్తి, కుంట నారాయణరెడ్డి, రామ కోటయ్య, పిచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

కోదాడరూరల్ : మండల పరిధిలోని నల్లబండగూడెంకు చెందిన పిల్లి అనూష ఇటీవల క్యాన్సర్‌తో మృతి చెందింది. మంగళవారం ఆమె కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు పందిరి నాగిరెడ్డి పరామర్శించి, రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు.

జూలూరి గౌరీశంకర్ పరామర్శ



సత్యవతి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జూలూరి గౌరీశంకర్ తదితరులు

కోదాడఅర్బన్ : కోదాడ పట్టణానికి చెందిన వ్యాపారవేత్త, మాజీ జెడ్పీటీసీ గరిణె కోటేశ్వరరావు సతీమణి సత్యవతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. మంగళవారం కోదాడలోని అతని నివాసంలో కోటేశ్వరరావును తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా సత్యవతి చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. కోటేశ్వరరావు కుమారులు గరిణె శ్రీధర్, గరిణె సురేందర్‌లకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకుడు ఎల్‌వీ కుమార్, తెర సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షుడు వేముల వెంకటేశ్వర్లు, చలిగంటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానాభివృద్ధి



కోదాడ పబ్లిక్ క్లబ్‌లో పుస్తక ప్రదర్శనను ప్రారంభించి మాట్లాడుతున్న ఎంఈఓ సలీం షరీఫ్

కోదాడఅర్బన్ : పుస్తక పఠనంతో విజ్ఞానం అభివృద్ధి చెందుతుందని, ప్రతిఒక్కరూ పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని కోదాడ మండల విద్యాధికారి ఎండీ సలీం షరీఫ్ అన్నారు. సోమవారం కోదాడ పబ్లిక్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మేధావులు, శాస్త్రవేత్తలుగా తయారు అవ్వాలన్నా, మంచి నడవడికతో అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలన్న పుస్తక పఠనంతోనే సాధ్యమవుతుందన్నారు. యువత సెల్‌ఫోన్లను వీడి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. నేటి నుంచి 20 రోజుల పాటు నిర్వహించే ఈ పుస్తక ప్రదర్శన, అమ్మకాలను పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పబ్లిక్ క్లబ్ అధ్యక్షుడు వక్కవంతుల నాగార్జున, కార్యదర్శి వల్లూరి రామిరెడ్డి, సభ్యులు చింతపాటి శ్రీనివాసరావు, మేకల వెంకట్రావు, కరుణాకర్, నరసయ్య, చిన్ని, విద్యాసాగర్, రాధాకృష్ణ, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి



హుజూర్‌నగర్ : ఎఫ్‌ఎల్‌ఎన్ సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ సైదానాయక్

హుజూర్‌నగర్ : విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి భూక్య సైదానాయక్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత ఆరు రోజులుగా నిర్వహిస్తున్న ఎఫ్‌ఎల్‌ఎన్ శిక్షణ ముగింపు సమావేశం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎఫ్‌ఎల్‌ఎన్ మండల నోడల్ అధికారి బి.శ్రీనివాసరెడ్డి, కాంప్లెక్స్ హెచ్‌ఎం ఎస్.శ్రీనివాసరెడ్డి, ఇ.కోటిరెడ్డి, హెచ్‌ఎం ఉదయశ్రీ, డీఆర్పీ శ్రీనివాస్, ఆర్పీలు నరసింహారావు, జయరాం, సురేష్, దేవుడు, సీఆర్పీలు సైదులు, రమేష్, బ్రహ్మం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డిజిటల్ తరగతులు ప్రారంభం



డిజిటల్ తరగతులు ప్రారంభించి మాట్లాడుతున్న ఎంఈఓ ఛత్రునాయక్

పాలకవీడు : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం డిజిటల్ తరగతులు ప్రారంభించినట్లు ఎంఈఓ ఛత్రునాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డిజిటల్ తరగతులు ప్రారంభించి అనంతరం ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. విద్యార్థులకు అర్థమయ్యేలా డిజిటల్ పాఠాలు బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలో ఎనిమిది ప్రభుత్వ ప్రాథమిక, రెండు ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు డిజిటల్ పాఠాలు బోధించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలునాయక్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి



జీపీ కార్మికులకు బియ్యం, నగదు అందజేస్తున్న ఓజో ఫౌండేషన్ ఇన్‌చార్జ్ వెంకన్న

హుజూర్‌నగర్‌రూరల్ : గ్రామ పంచాయతీ కార్మికులకు కనీసం వేతనం రూ.19,500 ఇవ్వాలని ఓజో ఫౌండేషన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుక్కల వెంకన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేస్తున్న కార్మికులకు ఓజో ఫౌండేషన్ తరపున సంఘీభావం తెలిపి 100 కేజీల బియ్యం, రూ.5 వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షుడు షేక్ హసన్‌మియా, ఉపాధ్యక్షుడు అలవాల కొండలు, యల్లమ్మ, రత్నం, ప్రసాద్ అంజయ్య, వీరారెడ్డి, శాంతమ్మ, కాశమ్మ, నాగరాజు, సైదులు, శ్రీనివాసరెడ్డి, వినోద్, వెంకన్న, ఓజో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయాల్లో అన్నదానం



కోదాడలో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

కోదాడఅర్బన్ : పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో వేంచేసియున్న అభయాంజనేయస్వామికి మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. స్వామివారికి పంచామృతాభిషేకాలు, సింధూర పూజ, ఆకుపూజ, పుష్పాలంకరణ అనంతరం మహార్నివేదన గావించారు. అనంతరం దాతల సహకారంతో ఆలయ కమిటీ సభ్యులు, దాతలు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు జూకూరి అంజయ్య, కార్యదర్శి తిరపతయ్య, అన్నదాన నిర్వాహకుడు దేవరశెట్టి హనుమంతరావు, దాతలు కృష్ణయ్య, సంధ్యారాణి, వెంకటసూర్యారెడ్డి, విజయలక్ష్మి, రామారావు, కృష్ణమూర్తి, సత్యం, వంశీకృష్ణ పాల్గొన్నారు.

చిలుకూరులో..

చిలుకూరు : మండల కేంద్రంలోని వీరాంజనేయ స్వామి ఆలయం, అభయాంజనేయస్వామి దేవాలయాల్లో మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాతల సహకారంతో ఆలయాల కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం దాతలను సన్మానించారు.

సంక్షిప్త సమాచారం

→ 'గృహలక్ష్మి'పై స్పష్టమైన ప్రకటన చేయాలి

మునగాల : గృహలక్ష్మి పథకంపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు మండవ చంద్రయ్య మంగళవారం మునగాలలో ఒక ప్రకటనలో కోరారు. సొంత స్థలం ఉన్న వారు గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకునే విధానంలో స్పష్టత లేదని, నాలుగు రోజుల్లోనే దరఖాస్తు చేసుకోవాలని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుండడంతో పేదలు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే విధానం, గడువు తేదీ తదితర అంశాలకు సంబంధించి ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలని కోరారు.

→ కమీషన్ పెంపుపై రేషన్ డీలర్ల హర్షం

మునగాల : రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్లకు క్వింటాకు రూ.70 నుంచి రూ.140ల కమీషన్ పెంచడంతో పాటు హెల్త్ కార్డులు ఇస్తున్నట్లు ప్రకటించడంతో మండలంలోని రేషన్ డీలర్లు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొల్లపూడి శ్రీనివాస్ మునగాలలో మాట్లాడుతూ తమ డిమాండ్ల పట్ల స్పందించి పరిష్కరించినందుకు సీఎం కేసీఆర్, ఆర్థికమంత్రి హరీష్‌రావు, సివిల్ సప్లై శాఖ మంత్రి గంగుల కమలాకర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

→ నాగేశ్వరరావు నియామకం

నడిగూడెం : టీడీపీ నల్గొండ పార్లమెంటరి నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు గుండు నాగేశ్వరరావు నియమితులయ్యారు. ఈమేరకు పార్టీ నల్గొండ పార్లమెంటరి నియోజకవర్గ అధ్యక్షుడు కసిరెడ్డి శేఖర్‌రెడ్డి మంగళవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావును పార్టీ కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఓరుగంటి ప్రభాకర్‌రావు అభినందించారు.

→ రక్షణ చట్టంపై అవగాహన

గరిడేపల్లి : మండలంలోని గడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలోని గ్రామీణ కుటుంబ పరిస్థితులు, గ్రామీణులకు వినియోగదారుల రక్షణ చట్టం, ఖాతా నిర్వహణ వ్యవస్థపై ప్రజలకు సామాజిక విజ్ఞాన కళాశాల సైఫాబాద్‌కు చెందిన బీఎస్సీ డిగ్రీ విద్యార్థులు అవగాహన కల్పించినట్లు కేవీకే శాస్త్రవేత్త సుగంధి మంగళవారం తెలిపారు. కార్యక్రమంలో రావెఫ్ విద్యార్థులు శ్వేత, స్నేహ, సింధూజ, అక్షిత, హర్షిత, మధుమిత, రజిత, నాజినిస్, పుష్పా, స్థానిక ప్రజలు నవ్య, హేమలత, భిక్షం, కోటమ్మ, ధనమ్మ, లింగయ్య, నర్సింహారావు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

→ ఎమ్మెల్యే సహకారంతో గ్రామ అభివృద్ధి

గరిడేపల్లి : ఎమ్మెల్యే సైదిరెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు పానుగోడు సర్పంచ్ జోగు సరోజినిపిచ్చిరెడ్డి తెలిపారు. మంగళవారం గ్రామంలో ఎస్‌ఆర్‌ఈజీపీ ద్వారా మంజూరైన రూ. 50 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో జానీ, పకీర తదితరులు ఉన్నారు.

→ కళ్ల కలక నివారణకు చర్యలు చేపట్టాలి

హుజూర్‌నగర్ : పట్టణంలో వ్యాపిస్తున్న కళ్ల కలక వ్యాధి నివారణకు చర్యలు చేపట్టాలని అంబేద్కర్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు కె.యోహాన్ కోరారు. మంగళవారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పలు వార్డుల్లో తీవ్రంగా వ్యాపిస్తున్న కండ్ల కలకతో ఏమి చేయాలో అర్థంకాక ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని చెప్పారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని కోరారు.